# ఛానెల్ మర్డర్

**వెన్నెల్లో వంపులు తిరిగి కనిపిస్తున్న తారు రోడ్డు నల్లత్రాచులా ఉంది.**
**బుల్లెట్ మీద వస్తున్న పులిరాజు... తారు రోడ్డు మీద నుంచి పక్కనున్న మట్టి రోడ్డు వైపు పోనిచ్చాడు మోటర్ సైకిల్‌ని.**

పులిరాజు అంటే పులే. ఒడ్డు పొడుగుతో... ఎర్ర జీరలున్న పిల్లి కళ్లతో... మెలితిప్పిన మీసాలతో... ఊళ్లో కనిపించాడంటే కన్నెపిల్లలందరూ చాటుకి తప్పుకుంటారు. కంటికి పసందుగా ఆడపిల్ల కనిపించిందంటే పంజా విసరకుండా ఉండడు. అతని కబంధ హస్తాల్లో నలిగి శీలం కోల్పోవాల్సిందే!

తరతరాలు కూర్చుని తిన్నా తరిగిపోని ఆస్తి పులిరాజు తాత ముత్తాతలు సంపాదించారు. చిన్నప్పటి నుంచి ఆకతాయితనంగా పెరిగాడు. వయసు మీది కొచ్చాక అచ్చోసిన ఆబోతు అయ్యాడు. పొద్దస్తమానం తాగడం... రాత్రి కాగానే కనిపించిన అమ్మాయి చేయి పట్టుకుని పక్కలోకి లాగడం... అతని నిత్య కృత్యాలు. అతడి తండ్రి పులిరాజునేం కట్టడి చేయలేక పోయాడు. అవును మరి మొక్కై వంగనిది మానై వంగదు కదా!

ఒక్కగానొక్క కొడుకు. వంశాంకురమని ముద్దు చేస్తే ఆఖరికి కొరగాకుండా పోయాడు. ముందు ముందు పులిరాజు ఆగడాలు చూడాల్సి వస్తుందనేమో... చిన్నప్పుడే అతని తల్లి పరలోకానికి వెళ్లిపోయింది. ఊళ్లో వాళ్లు కొడుకు మీద రోజు కొకటి చెబుతుంటే... వాళ్లకి న్యాయం చెయ్యలేక... కొడుక్కి బుద్ధి చెప్పలేక కుమిలి కుమిలి మంచం ఎక్కాడు అతడి తండ్రి. అప్పటి నుంచి మరీ పెట్రేగిపోయాడు. ధన బలం తోటి... పశు బలంతోటి కనిపించిన ఆడదాన్నల్లా లొంగదీసుకునే వాడు.

అయిదేళ్ల క్రితం అతడికి పెళ్లి చేస్తే మారతాడేమోనన్న పిచ్చి నమ్మకంతో పక్కూరి పిల్లని తెచ్చి పెళ్లి చేశాడు. పెళ్లి పులిరాజులో ఏం మార్పు తీసుకురాలేక పోయింది. పైగా అక్కయ్యని చూడ్డానికొచ్చిన మరదల్ని మంచం మీదకి లాగి మల్లె చెండులా నలిపేశాడు. అది చూసి నిలదీసిన భార్యని పీక నులిమి చంపేశాడు. తన రాకవల్ల అక్కయ్య మరణించిందన్న దిగులుతో మరదలు ఒకరోజు నూతిలో దూకి ఆత్మహత్య చేసుకుంది.

☆☆☆

మట్టిరోడ్డు మీద కొంత దూరం వెళ్లాక... అక్కడున్న మర్రిచెట్టు కింద ఒక అమ్మాయి నుంచునుండటం చూశాడు. పెదాలు తడుపుకున్నాడు.

పదిహేను రోజుల కొకసారి పట్నం వెళ్లి ఇంగ్లీషు సినిమా చూసి... తాగి ఇంటికి రావడం అలవాటు. నిషా, కొత్త రుచులు కావాలని... స్వర్గానుభూతి పొందాలని మెదడు ప్రేరేపిస్తోంది. ఇంగ్లీషు సిన్మాలోని సెక్స్‌సీన్లు అతడి మనః ఫలకంపై మెదులుతూ... ఒంటిని వేడెక్కించి.. కళ్లలో కోరికల జీరలు పెంచుతున్నాయి.


మోటార్ సైకిల్ ఆమె పక్కగా ఆపాడు. ఆమె ఆపాదమస్తకం వణికి పోసాగింది. పులిని చూసిన లేడిపిల్ల అయింది.

''నువ్వెవరు? అర్ధరాత్రి వంటరిగా ఇక్కడెందుకున్నావు?'' గాంభీర్యంగా అడగాడు.

''నాకు ఇష్టం లేని పెళ్లి చేయాలని మా వాళ్లు నన్ను వైజాగ్ తీసుకెళ్తుంటే మీ ఊరి బస్టాపులో బస్సాగినప్పుడు వాళ్లు చూడ

# మిస్టరీ

-ప్రా వెంకట సుబ్బారాయుడు




కుండా పరిగెత్తుకు వచ్చేశాను. నన్ను కాపాడండి. ప్లీజ్'' అర్థించింది.

''ఇక్కడ ఒంటరిగా ఉండటం ప్రమాదం. మా ఇంటి కెళ్దాం బండెక్కు. రేపు నీ గురించి ఆలోచిస్తాను'' అన్నాడు.

ఆమె ఎక్కడానికి తటపటా యిస్తుంటే...

''నీకే చెప్పేది. ఎక్కు'' కసురుకున్నట్లుగా అన్నాడు.

ఆమె ఎక్కి కూర్చుంది. బుల్లెట్ స్లోగా వెళుతోంది. అదంతా నిర్మానుష్య ప్రదేశమే. ముళ్ల డొంకల తోటి పిచ్చి చెట్లతోటి నిండి ఉంది. దూరంగా శ్మశానంలో శవం కాలుతున్నట్లుంది... మంటలు అప్పుడప్పుడు పైకి లేస్తున్నాయి. నిటారుగా ఉన్న చెట్లు... వికృత నృత్యం చేయబోయే పిశాచ గణాల్లా ఉన్నాయి... షడన్‌గా బ్రేక్ వేశాడు. ఆమె కుచాగ్రాలు వీపుకి పదునుగా గుచ్చుకుని.. మత్తెక్కించాయి. మళ్లీ మళ్లీ షడన్ బ్రేక్ వేస్తూ బండి ముందుకు పోనిస్తు

## అ'ప్రియా' గిల్

న్నాడు.

ఆమె ముఖం మనసులో మెదల సాగింది.

గుండ్రంగా.. పూర్ణ చంద్ర బింబంలా ఉన్న ముఖంలో విశాల మైన కళ్లు... చిన్ని వంపు తిరిగిన ముక్కు. తీయ తేనియని నింపుకున్నట్లు ఎర్ర పెదాలు... బిగుతైన, ఎత్తయిన వంక్ష సంపద... వాటిని పూర్తిగా కప్పి ఉంచలేని నిస్సహాయ స్థితిలో పైట... నెలవంక నడుము... విచ్చుకోవడానికి సిద్ధంగా ఉన్న గులాబీ మొగ్గలాంటి నాభి... వక్షస్థలంతో పోటీ పడుతున్నట్లున్న జఘన భాగం... తల్చుకుంటున్న కొద్దీ తాపాన్ని ఆపుకోలేక పోతున్నాడు. బండినాపి... దిగి ఆమె వంక చూశాడు. ఆ కళ్లలో కోరిక ప్రస్ఫుటంగా కనిపిస్తోంది.

''ఏమిటిక్కడ ఆపారు?'' ఆందోళనగా అంది.

''నిన్ను ఇంటికెళ్లి అనుభవిద్దామనుకున్నాను. కానీ, అంత వరకూ నా మనసు ఊర్కోవడం లేదు. అందుకే...'' అతని ముఖంలో కర్కశ రేఖలు...

''ప్లీజ్... నన్నేం చేయకండి... ఇష్టం లేని పెళ్లి చేసి నా బతుకు నాశనం చేస్తారని పారిపోయి వచ్చాను. నా జీవితం నాశనం చేయకండి...'' ఏడుస్తూ చేతులు జోడించింది.

ఆమె ఏడుపు అరణ్య రోదనైంది. ఎంతోమంది జీవితాలను బలి తీసుకున్న పులిరాజు మనసుని ఆమె మాటలు.. కరిగించ లేక పోయాయి.

చీకట్లో ఆహారం మీదికి లంఘించిన పులిలా ఆమె మీద పడ్డాడు. రక్కాడు. కొరికాడు. దుస్తులు పీలికలు పీలికలు చేశాడు. ఆమె లొంగకుండా ఉండటానికి విశ్వ ప్రయత్నం చేసింది. చివరికి పశు బలానికి లొంగిపోయింది. శీలం కోల్పోయింది.

లేచి దుస్తులు కట్టుకుంటూ... బోర్లా పడుకున్న ఆమె వంక విజయ గర్వంతో చూశాడు. మొత్తానికి అనుకోకుండా గొప్ప సుఖం పొందినందుకు తనలో తనే మురిసి పోతున్నాడు. ఆమెని పై నుంచి కింది దాకా మరోసారి చూస్తుంటే ఒళ్లు జలదరించింది. ముచ్చెమటలు పోశాయి. కారణం- బోర్లా పడుకున్న ఆమె కాళ్లు పై వేపునకి ఉన్నాయి. వాటి వంక భయంగా చూస్తున్నంతలో తల పై వైపునకి గుండ్రంగా తిరిగింది. పులిరాజు నాలుక పిడచకట్టుకు పోయింది. గొంతు ఎండుకు పోయింది. చెమటకి దుస్తులు ఒంటికి అతుక్కుపోయాయి.

దూరంగా నక్కలు ఊళలు పెడుతున్నాయి. తీతువులు విషాద గీతం మూకుమ్మడిగా ఆలపిస్తున్నాయి. కీచురాళ్ల శబ్దం క్షణ క్షణానికి పెరుగుతూ పెద్దదవ సాగింది. గుడ్లగూబ ఒకటి కీచుమని అరుస్తూ ... పులిరాజు తల మీద కొడుతూ.. గిరికీలు కొడుతూ తిరుగుతోంది.

ఆమె తల నవ్వుతోంది. జుట్టు పైకి నుంచుంది. ఆమె ముఖంలో -

వరి కోతకి కూలి కొచ్చినప్పుడు మానభంగం చేసిన రంగి ముఖం... తన గది ఊడ్చటానికి వచ్చిన కమలని చేయి పట్టుకు మంచం మీదకి లాగినప్పుడు... 'వారం రోజుల్లో బావతో తన పెళ్లి అవుతుందనీ... తన బతుకు నాశనం చేయవద్దనీ బతిమిలాడిన ముఖం... పాలేరు రంగడి పెళ్లాం ముఖం...

పూజ చేసుకు తిరిగొస్తుంటే తన చేతుల్లో అత్యాచారానికి గురైన పూజారి కూతురు పుష్ప ముఖం తన భార్య రాగిణి ముఖం... మరదలి ముత్యం ముఖం... నవ్వుతూ కనిపించ సాగాయి. ఆ నవ్వు మృత్యు నాదాంలా ఉంది. ఆడపిల్లల్ని హడలెత్తించి పైశాచికంగా అనుభవించిన పులిరాజు వణికి పోతున్నాడు.

భయంగా అరుస్తూ పరిగెత్తసాగాడు. అతని వెనకాలే ఆమె చేయి వెంబడించ సాగింది. దాదాపు గాల్లో పరుగెడుతున్నాడు. అతనికి తొడల దగ్గర నొప్పిగా అనిపించ సాగింది. ఆగి చూసుకున్నాడు. అక్కడంతా రక్తసిక్తం. వెనక్కి చూశాడు. ఎన్నెన్నో ఆకారాలు తన వైపునకు వస్తున్నట్లు అనిపించ సాగింది. అవన్నీ కన్నెపిల్లలవే. అంతే ... కుప్పకూలి పోయాడు. పులిరాజు ప్రాణాలు అనంత వాయువుల్లో కలిసి పోయాయి.

మరుసటి రోజు పులిరాజు చచ్చిపోయాడన్న వార్త ఊరంతా దావానలంలా వ్యాపించింది. ప్రతి కన్నెపిల్లా ధైర్యంగా గుమ్మం దాటొచ్చి ... పులిరాజు శవాన్ని చూసి కాండ్రించి ఉమ్మేసి వెళుతోంది.

పులిరాజు శరీరం మీద ఏ గాయమూ లేదు. ఎవరూ చంపిన ఆనవాళ్లు లేవు, మరెలా చనిపోయాడు? అందరూ అనుకున్నట్లు దెయ్యం చంపిందా? షిట్... ఈ కాలంలో దెయ్యాలా?

పోలీసులకి ఇప్పటికీ పులిరాజు మరణం మిస్టరీగానే ఉంది!



'బాగున్నారా' సినిమాతో అందరూ తనను అదే ప్రశ్న అడిగేలా చిత్ర హీరోయిన్ ప్రవర్తించిందని నిర్మాత వాపోతున్నారు. ఈ అమ్మడి విచిత్ర కోరికలకు నిర్మాత రాజీ పడలేక సుమారు 20 లక్షలు ఖర్చు చేశారట. ఇంత ఖర్చు చేసినా ఏనాడు షూటింగ్‌కు సవ్యంగా రాలేదని, వచ్చిననాడు నిర్మాత సెల్ ఫోన్‌లో ముంబాయికి ఎస్.టి.డి. చేసి గంటల తరబడి మాట్లాడేదని ఆయన చెబుతున్నారు. షూటింగ్ ఆలస్యానికి కారణం హీరోయినే నట.